విశాలాంధ్ర
చందా వివరాలు
దిన పత్రిక 16 పైసలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
నెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-64	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర

పంపుటి 23 సంచిక 359 | విజయవాడ 30-3-74 శనివారం | 4 పేజీలు 16 పైసలు

కండ్లకు రక్షణ కలిగించి అందమును ఇనుమడింప చేయును
దర్బారు కాటుక [రిజి స్టర్డ్]
ఉత్పత్తిదారులు
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4
దర్బారు కాటుక, తిలకం
తయారుచేయువారు
ఏజెంట్లు, శ్రీ వెంకటేశ్వర ట్రేడింగ్ ఎజన్సీస్, విజయవాడ-1 ఫోన్: 771

గోధుమటోకు వ్యాపారస్వాధీనం రద్దుపై వాయిదా తీర్మానం

లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్‌చే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ మార్చి 29

గోధుమ టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకుని యింతవరకు అనుసరిస్తున్న విధానానికి స్వస్తి చెప్పినందుకు నిరసనగా ప్రభుత్వంపై అభిశంసన తెలుపుతూ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి నేడు లోక్‌సభలో డిప్యూటి స్పీకరు శ్రీ జి జి స్వెల్ అనుమతి నిరాకరించారు.

కొత్త గోధుమ విధానాన్ని తర్పించవలసిందిగా గతిపక్షం చేసిన డిమాండుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రమా రామయ్య అంగీకరించారు.

శ్రీయుతులు మధుదండవతే, సమర్ గుహ (ఉభయులు సోషలిస్టులు) వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చారు.

వ్యవసాయ మంత్రిత్వశాఖ బడ్జెట్ డిమాండ్లపై తర్పు సందర్భంగా, గోధుమల విధానంపై తర్పించేందుకు అవకాశం కల్పించబడుతుందని చెప్పి వాయిదా తీర్మానానికి స్పీకరు అనుమతి నిరాకరించారు.

ప్రభుత్వ విధానాన్ని మార్చుచేయుతవలసిన అవసరతపై స్పీకరుతో వాదిస్తూ కొత్త గోధుమ విధానాన్ని వామపక్ష ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వతర్కవల్ల సంతృప్తి యం కాలేదు. పూర్తిగా మూలిపోయిన వేసవి కృతిమమైన కొరత సృష్టించబడుతుందని దండవతే చెప్పారు.

ప్రభుత్వం తన పాత విధానాన్ని మార్చుకోవాలని ముందు ప్రతిపక్షాలతో సంప్రదించి ఉండాల్సిందని శ్రీ హీరేన్ ముఖర్జీ కమ్యూ. శ్రీ సమర్‌గుహ (సోష) చెప్పారు

దొంగ వర్తకాన్ని, అధిక లాభార్జనను తగ్గించే కొత్త విధానం దట్టబడ్డం చేస్తుందని శ్రీ ఎ కె గోపాలన్ (మార్క్సిస్టు) సమర్థించారు

ప్రభుత్వం తన కొత్త విధానాన్ని ప్రకటించిన వెంటనే, గోధుమల ధర కిలో 30 నుండి 40 పైసలవరకు పెరిగిపోయిందని శ్రీ ఎస్ ఎం బెనర్జీ (కమ్యూ) చెప్పారు

ఈ మార్పువల్ల పెద్ద మోసం జరిగిపోతుందని మధులిమాయే అన్నారు

ప్రభుత్వం అవసరం పోయినతరువాత

విశాలాంధ్ర

1974 మార్చి 30 శనివారం

పుదుచ్చేరి

పుదుచ్చేరి శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ లభించలేదు. అప్పటివరకు అధికారంలో ఉన్న డి.యం.కె. పార్టీ ఘోర పరాజయం పొందగా, ఎన్నికల వర్తమానాలు చేసుకున్న అన్నా డి. యం. కె.- కమ్యూనిస్టుపార్టీలను అన్నిటికంటే పెద్దసంఖ్యాబలంగల పార్టీలుగా ఓటర్లు ఎన్నుకున్నారు. మూడు వారాల క్రితం అన్నా డి.యం.కె. మంత్రివర్గం ఏర్పడింది. ఆ తరువాత కొద్దిరోజులకు కమ్యూనిస్టుపార్టీ కూడా మంత్రి వర్గంలో చేరింది.

మిశ్రమ మంత్రివర్గాన్ని పతనం చేస్తాం అని సిండికేట్ కామరాజ్ అదినుండి ఆగ్రహంతో, ప్రతీకారధోరణితో నిప్పులు కక్కుతున్నారు. సిండికేటు కాంగ్రెసు అభివృద్ధినిరోధక స్వభావంతో భంగపాటు చెందిన కామరాజ్ అంతకంటే భిన్నంగా ఉండలేదు. అవినీతితో గబ్బుకొడుతున్న డి.యం.కె. ఏ అవకాశందొరికినా మిశ్రమ మంత్రివర్గాన్ని కూల్చివేయటానికి సకల యత్నాలు చేస్తున్నది. కాని కాంగ్రెస్ అనుసరించిన పంథా, అవలంబించిన తీరు ప్రజాతంత్రవాదులను తీవ్రంగా కలవరపరుస్తున్నది.

మిగిలిన పార్టీలకంటే సంఖ్యాబలం ఉండికనుక మిశ్రమ మంత్రివర్గం ఎల్లకాలం కొనసాగే హక్కు ఉండదు ఏ ప్రజాతంత్ర వాదీ వాదించలేడు. కానీ అన్నా డి. యం. కె. మంత్రివర్గం ఏర్పాటుకు కేంద్ర కాంగ్రెసు నాయకత్వం అంగీకరించినందునే పుదుచ్చేరిలో రామస్వామి మంత్రివర్గం ఏర్పడింది. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించగలమని కాంగ్రెసు అధ్యక్షుడు శంకరదయాళ్ శర్మ పదే పదే నొక్కి చెప్పాడు. మంత్రివర్గం ఏర్పడిన తరువాత తొలిపారిగా శాసనసభ సమావేశం అయింది. బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి రామస్వామి, నిర్వేశన స్థలం ఆక్రమించి ఉన్న ప్రతి వ్యవసాయ కార్మికునికి పట్టాలు మంజూరుచేస్తామని ప్రకటించాడు. ఆవిధంగా 10 వేల మంది వ్యవసాయ కార్మికులు ఈ చట్టంవల్ల లాభం పొందగలరని అంచనా. అదేవిధంగా వనరుల సమీకరణను సంబంధించి ప్రభుత్వ విధానాన్ని వివరించారు. ఇందులో ఏ అంశాన్ని కాంగ్రెస్ వ్యతిరేకం? పోనీ చేసిన వాగ్దానాలను అమలుపర్చే అవకాశం ఇచ్చారా? లేక ముందుగా చేసుకున్న పథకం ప్రకారం సిండికేట్, డి.యం.కె.లతో చేతులు కలిపి మిశ్రమమంత్రి వర్గాన్ని కూల్చదోయడానికి నిర్ణయించారా?

ఏ విధంగా చూసినా కాంగ్రెసుపార్టీ అనుసరించిన వైఖరి పచ్చి అవకాశవాదంతో బాధ్యతారాహిత్యంతో కూడుకుని ఉన్నదనేది స్పష్టం.

ఎన్నికలలో సిండికేటుతో బొత్తుపెట్టుకోవటం, ఎన్నికల అనంతరం కనీస ప్రజాస్వామ్య సూత్రాలను పాటించకుండా మొదటి శాసనసభా సమావేశంలోనే మిశ్రమ మంత్రివర్గాన్ని ఓడించటంలో కాంగ్రెసు చూపించిన ఆతురత ఆ పార్టీ తిమిళనాడు, పుదుచ్చేరి రాజకీయాలలో అనుసరిస్తున్న నీతిమాలిన, సూత్రరహిత విధానాలకు తార్కాణం. ఇది ప్రజాతంత్ర ఉద్యమానికి తీవ్ర హాని.

రాష్ట్రపతిపాలన ఎక్కువకాలం కొనసాగటం ప్రజాస్వామ్య విరుద్ధం. త్వరలోనే ఎన్నికలు జరిపించి ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పరచేందుకు కేంద్రం పూనుకోవడం ఒక్కటే సత్యమైన మార్గం.

కీలకాయుధాల పరిమితికి సోవియట్, అమెరికాల కృషి

కిసింగర్ పర్యటన తర్వాత సంయుక్త ప్రకటనలో వెల్లడి

మాస్కో, మార్చి 28

కీలక ఆయుధాల పరిమితికి సంబంధించిన కృషిని కొనసాగించేందుకు సోవియట్ యూనియన్, అమెరికాలు [illegible] అంగీకరించాయి.

కీలక ఆయుధాల పరిమితి సమస్య సంబంధించినంతవరకు, వర్గపరమైన ఆమోదయోగ్యమైన పరిష్కారానికి అవకాశాలు పెరుగుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ మాస్కోలో పర్యటన తరువాత విడుదలైన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ ఇతర సోవియట్ అధికారులతో హెన్రీ కిసింగర్ 20 గంటలపాటు చర్చలు జరిపారు.

ఉభయ దేశాలమధ్య జరిగినవర్గచర్చలవల్ల పరిజ్ఞానము మాత్రమే పాదిందాయి నిర్దిష్టమైన నూతన సమస్యలపై ఈ చర్చలు జరిగాయి అని ఆ ప్రకటన పేర్కొంది

విక్టర్ నూర్కో పర్యటన శేదీపిగాని, సోవియట్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా వెనక్కి ఆమోదించక పోవటాన్ని గాని సంయుక్త ప్రకటనలో ప్రస్తావించలేదు.

వర్గీ మానియా సమస్య వ్యక్తిగా మాత్రమే సంయుక్త ప్రకటనలో ప్రస్తావించబడింది. వర్గీమానియా సమస్యపై కెనిడా కాంతి సహకారంలో ఉభయదేశాల ప్రత్యేక పాత్రను దృష్టిలో ఉంచుకొని, వర్గీమానియా ఒప్పందంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి ఉభయ దేశాలు కృషి చేస్తాయని ఆ ప్రకటన తెలిపింది.

ఎస్. వి. యూనివర్శిటీ స్టాఫ్ టెన్నిస్ పోటీలు

కాళహస్తి, మార్చి 28

ఎస్. వి. యూనివర్శిటీ స్టాఫ్ టెన్నిస్ పోటీలు ఈనెల 17 నుండి 19 వరకు కాళహస్తి ప్రభుత్వకళాశాల ఆవరణలో జరిగాయి.

రాయలసీమ రాయలసీమ్ శ్రీ జి. వి. శర్మ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. సోమేశ్వరరావు ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహించారు.

ఎస్. వి. యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజి తిరుపతి వారికి ప్రథమ బహుమతి, కడప ప్రభుత్వ కళాశాలవారికి ద్వితీయ బహుమతి లభించాయి.

సహకార భూమి తనఖా బ్యాంకు జనరల్ బాడీ

కాళహస్తి సహకార భూమి తనఖా బ్యాంకు సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ పి. పట్టారెడ్డి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ కె. వి. రామసుబ్బారావు వార్షిక నివేదిక విన్పించారు. వార్షిక నివేదికను, 1971.72, 72.73 ఆడిట్ రిపోర్టును ఆమోదించారు 1972.73 సంవత్సర నికర లాభం రు. 20,312 వుంది రాబోయేకాలంలో తనఖా విస్తారానికి రు. 65 వేలు మంజూరుచేశారు.

రాష్ట్రప్రభుత్వోద్యోగుల వేతనాలు పెంచేదిలేదు

—ముఖ్యమంత్రి

హైదరాబాద్, మార్చి 28

సమీప భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను సవరించబడుతాయని, అదనపు కరువుభత్యాన్ని ఇవ్వబడుతాయని జరుగుతున్న వేదు శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీజలగంవెంగళరావు ప్రకటించారు.

శ్రీ వి. వి. రామారావు ప్రశ్నకు సమాధానంగా అయన పై విషయం చెప్పారు.

ప్రస్తుతం అమలులోవున్న వేతన స్కేళ్ళ వ్యత్యాసాలను తొలగించటం, కరువు భత్యం కలపబడిన వేతన స్కేళ్ళను ఇవ్వటం జరుపరిశీలించేందుకు ఒక కమిటీని నియమించే విషయం ప్రభుత్వపరిశీలనలో వున్నదని అయన చెప్పాడు.

ఉద్యోగులకు ఇటీవల పెంచబడిన కరువు భత్యంవల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి రు. 18 కోట్లు అదనంగా అవ్వవుతుందని అందువల్ల అదనపు భారాన్ని భరించే స్థితిలో ప్రభుత్వం లేదని అయనన్నారు.

అనర్హుల తొలగింపు బిల్లు ఆమోదం

వేతనాలు చెల్లింపు, అనర్హుల తొలగింపు (ద్వితీయ సవరణ) బిల్లు 1974 ను నేడు శాసనసభ స్వల్ప చర్చలతో ఆమోదించింది.

శాసన విద్యుత్తు తమ నియోజక వర్గాలను అభివృద్ధి పరిచే బాధ్యతలను నిర్వర్తించేందుకు రు. 250 చెల్లింపు, శాసన సభ్యులకు ఇంటర్వ్యూ సౌకర్యం కలిగించటం న్యూ లెజిస్లేటర్స్ హాస్టల్‌లోని సింగిల్ రూమ్‌లో వుండే వారికి ఉచిత సౌకర్యం కలిగించేందుకు తగ్గ బిల్లు ఫుడ్కోంబడింది.

కీలకాయుధాల పరిమితికి సోవియట్, అమెరికాల కృషి

కిసింగర్ పర్యటన తర్వాత సంయుక్త ప్రకటనలో వెల్లడి

మాస్కో, మార్చి 28

కీలక ఆయుధాల పరిమితికి సంబంధించిన కృషిని కొనసాగించేందుకు సోవియట్ యూనియన్, అమెరికాలు [illegible] అంగీకరించాయి.

కీలక ఆయుధాల పరిమితి సమస్య సంబంధించినంతవరకు, వర్గపరమైన ఆమోదయోగ్యమైన పరిష్కారానికి అవకాశాలు పెరుగుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ మాస్కో పర్యటన తరువాత విడుదలైన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ ఇతర సోవియట్ అధికారులతో హెన్రీ కిసింగర్ 20 గంటలపాటు చర్చలు జరిపారు.

ఉభయ దేశాలమధ్య జరిగినవర్గచర్చలవల్ల పరిజ్ఞానము మాత్రమే పాదిందాయి నిర్దిష్టమైన నూతన సమస్యలపై ఈ చర్చలు జరిగాయి అని ఆ ప్రకటన పేర్కొంది

విక్టర్ నూర్కో పర్యటన శేదీపిగాని, సోవియట్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా వెనక్కి ఆమోదించక పోవటాన్ని గాని సంయుక్త ప్రకటనలో ప్రస్తావించలేదు.

వర్గీ మానియా సమస్య వ్యక్తిగా మాత్రమే సంయుక్త ప్రకటనలో ప్రస్తావించబడింది. వర్గీమానియా సమస్యపై కెనిడా కాంతి సహకారంలో ఉభయదేశాల ప్రత్యేక పాత్రను దృష్టిలో ఉంచుకొని, వర్గీమానియా ఒప్పందంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి ఉభయ దేశాలు కృషి చేస్తాయని ఆ ప్రకటన తెలిపింది.

ఆకేరుపై తక్షణమే అనకట్టల నిర్మాణం

మానుకోట తాలూకా రైతు సంఘం మహాసభ డిమాండ్

మానుకోట, మార్చి 28

పరుగెర్లపల్లి, మానుకోట తాలూకాలోని ఆకేరుపై చేపట్టిన కొమ్ములంచ, ఉగ్గంపల్లి అనకట్టలను తక్షణమే పూర్తి చేయాలని, మానుకోట తాలూకా అనన రైతుమహాసభ డిమాండ్ చేసింది.

ఈ మహాసభ పరిగిడిపల్లిలో శ్రీయుతులు చిర్ర లింగయ్య, దివాకరాదారి అధ్యక్షతన జరిగింది. మహాసభలో శ్రీ యూతు ఆనర్. మోహనరావు, సంకటబుద్ధి పాల్గొని మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిస్థితులను రైతుల సమస్యలను, వానిని పరిష్కరించు కోవలసిన తీరును వివరించారు.

నూతన కార్యవర్గం

తరువాత సుదీర్ఘ సభ, అధ్యక్షులుగా శ్రీ తమ్మర వెంకట్రామనర్సయ్యను, కార్యదర్శిగా శ్రీ బండ్యాలపోచయ్యను, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు చింతకాయల రామయ్య, ఉల్లి దివాకరాదారిని, సహాయ కార్యదర్శిగా శ్రీ పరుపాటి మల్లారెడ్డినిఎన్నుకున్నారు.

ఉత్తణమే భూ సంస్కరణలను అమలు జరిపాలని, పిక్కీదార్లకు వెంటనే పట్టాలు యివ్వాలని, రక్షిత కౌలుదార్లకు యాజమాన్యపు హక్కు యివ్వాలని తదితర తీర్మానాలు చేసింది.

మహాసభకు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 600 మందితో ఊరేగింపు జరిగింది. అనంతరం బహిరంగసభజరిగింది.

పోస్టు కార్డులు రెవిన్యూ స్టాంపుల కొరత

సిద్దిపేట, మార్చి 21

సిద్దిపేటలో సుమారు 15 రోజులనుండి పోస్టు కార్డులు దొరుకుటలేదు.

అదే విధంగా రెవెన్యూ స్టాంపులు రూపాయిలోపలోవున్న స్టాంపులు దొరుకుటలేదు రూపాయి స్టాంపు ఎవరు కొనదలచు రు. 1.50 కు అమ్ముతున్నారు.

యు. యల్. పి. యం. హైస్కూలు వార్షికోత్సవం

సిద్దిపేటలో వున్న యు. యల్. పి. యం. హైస్కూలు వార్షికోత్సవం తమనెల 16 న డాక్టరు శ్రీ గోరి పాణి యం. బి. బి.యస్. అధ్యక్షతన స్కూలు ఆవరణలో జరిగినది.

స్కూలు హెడ్‌మాష్టరు శ్రీ శామ్యూల్ స్కూలు వార్షిక నివేదిక చదివినారు.

శ్రీ కలపాల వెంకటయ్యగారు (అడ్వొకేట్) రాష్ట్రపు. శ్రీ సూర్యనారాయణ యం. బి. బి. యస్. (పేరెంట్స్ అసోసియేషన్ ప్రసిడెంట్) శ్రీ వర్తి సింగ్ స్కూలు అభివృద్ధిని కొనియాడుతూ ప్రసంగించారు.

భరతనాట్యం, శాస్త్రీయ సంగీతం వగైరా కార్యక్రమాలు గెలుపొందినవారికి శ్రీ వర్తినిలు బహుమతులు పంచిపెట్టారు.

ధరల నిరోధకరణకు ప్రభుత్వ కృషి

లోకసభలో చావన్

న్యూఢిల్లీ, మార్చి 29

ప్రస్తుత స్థాయిలో ధరలను స్థిరీకరించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ధరల స్థిరీకరణ, నిత్యవసరిత్వ వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టటానికి ప్రభుత్వ దృక్పథాన్ని, శత్రువుల ప్రశ్నలకు అయన సమాధానం చెబుతూ పై విధంగా అన్నారు.

పంపకపద్ధతానికి అయిదు శాతం పెట్టుబడి ద్రవ్య శాఖ మంత్రి పై పరిమితి విధించటంద్వారా ద్రవ్యోల్బణాన్ని అరికట్టవచ్చునన్న శ్రీ వాజ్‌పాయి అభిప్రాయంతో తాను ఏకీభవించలేనని అన్నారు.

ఉత్పత్తి కార్యకలాపాలు, అభివృద్ధిరీతి సంబంధం వుండటం అవసరమని అన్నారు. పరిమితులు విధించాలంటే వెన్నులానికి సులభంగానే వుంటుంది గాని, అవి రణలో పార్శ్వకాదని అన్నారు.

లోటు ఆర్థిక విధానాన్ని పరిమితం చేయడం ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి తీసుకొనే పద్ధతులలో ఒకటని, ఈ పద్ధతిని ప్రభుత్వం అన్నదే కృషి ప్రారంభించిందని అన్నారు.

వాంచూ కమిటీ సిఫారసు చేసిన విధంగా పెద్ద నోట్లను రద్దుచేయరాదని ప్రభుత్వం నిర్ణయించినదని అన్నారు. అంతేకాక అందుబాటాగా వస్తువుల ఎగవేతను అరికట్టటానికి ప్రభుత్వం తర్కాలు తీసుకున్నదని అన్నారు.

ఇటీవల బడ్జెట్ ప్రతిపాదనల తరువాత ధరలు 30 శాతం పెరిగాయని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. కె. చంద్రప్పన్ చేసిన విమర్శను శ్రీ చావన్ త్రోసిపుచ్చారు. కొంత మేరకు ధరలు పెరిగిన మాట వాస్తవం అయితే ఏ మేరకు పెరిగింది తెలియజేయటానికి ప్రత్యేకంగా మరో ప్రశ్న వేయాలని మంత్రి అన్నారు.

రాజమండ్రి పేపరుమిల్లులో స్యూపరింటు విభాగం

శ్రీ బసిరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 29

రాష్ట్రంలో ఉన్న పేపర్ మిల్లుల్లో ఉత్పత్తి పెంచటానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరాలు లేవని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా శాసన మండలిలో వర్తమాన మంత్రి శ్రీ బసిరెడ్డి నేడు తెలిపారు.

రాజమండ్రి మిల్లు రు. 20 కోట్లతో స్యూపరింటు విభాగాన్ని పెట్టాలనిఒకప్రతిపాదన చేస్తుందనీ, ఇంకా పాంతరతిక వివరాలు పూర్తిగా రూపొందించబడలేదని ఉపప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

రాజమండ్రిలో 40 వేల టన్నులనుండి ఇప్పుడు 45 వేల మెట్రిక్ టన్నులకు ఉత్పత్తి పెరిగిందనీ, 16 వేల టన్నులకు పెంచడానికి అనుమతి కోరారని తెలిపారు.

సిర్పూర్ మిల్లులో 37,500 మంది, 40 వేల టన్నులకు ఉత్పత్తి పెరిగిందని, 65 వేల టన్నులకు పెంచాలని అనుమతి కోరిందని తెలిపారు.

ఈ మిల్లులకి ప్రభుత్వం అతి తక్కువ రేటుకు వెదురు సరఫరా చేస్తున్నదనీ, అంతకుముందు ప్రభుత్వ ఎస్టేట్, ప్రభుత్వ పుస్తకాలు, అవసరాలకు కావలసిన కాగితాన్ని మిల్లురేటుకు సరఫరా చేసే టట్లు మిల్స్‌పై వత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

మిల్లుకు విపరీతంగా రేట్లు పెంచుతున్నాయనీ, బ్లాక్‌లో అమ్ముకున్నారనీ, అందువల్ల రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే పేపర్ వంటివి మీద కనీసం కొంతభాగం వసూలుచేసి ప్రభుత్వానికి అలవాయిస్ తెలియజేయాలని శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ప్రిన్సిపుల్‌పాలసీ అనుసరిస్తూ రాష్ట్రంలో ఉన్న పేపర్ మిల్లులు ఉత్పత్తి ఇవ్వవలసి వుంటుందని అయన కోరారు. ఆ విషయం పరిశీలిస్తామని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో రెండుమిల్స్ మినహా తక్కిన అన్నిటిలో ఉత్పత్తి ఇస్తే దాదాపు రాష్ట్రప్రభుత్వానికి రెవిన్యూ కిందనే తీసికోవాలనీ మిల్లు రేటుకి ప్రభుత్వం నిర్వహించాలని శ్రీ వి. వి. రావుగారు డిమాండ్ చేశారు.

రాష్ట్రానికి 5 వేల టన్నుల పేపరు అవసరమని విద్యార్థులకు కొంత తక్కువ రేటుకు యివ్వడానికి మిల్లులు అంగీకరించాయని మంత్రి తెలిపారు. టన్ను 3250 రూపాయలకు పెంచగా విద్యార్థులకు రు. 2750 లకు యివ్వడానికి అంగీకరించాయన్నారు. అయితే యీవిధంగా ఆ పేపరు యిస్తున్నదీ తనవద్ద వివరాలు లేవన్నారు.

భద్రాచలం (పాండంగో) సెంట్రలంగో స్యూపరింటు ప్యాక్టరీ పెట్టవలసిందిగా రాష్ట్రం కోరిందని తెలిపారు.

శ్రీశైలం నిర్మాణం

శ్రీశైలం హైడ్రో విద్యుత్శక్తి ప్రాజెక్టుకు సంబంధించి రు. 74 కోట్లు అర్హవుతుందని అంతకా వేశారని, అయితే దానికన్నాఒక సంవత్సరంముందే నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా నేడు శాసనమండలిలో విద్యుత్ మంత్రి శ్రీ రాజారాం తెలియ పరిచారు

పెద్దాయన ప్రకారం 1979 నాటికి పూర్తి కావలసి వుందన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం అర్హవు గురించి 1973 లో రివైజ్ చేశామని, అర్హవు రు. 128.25 కోట్లు అర్హవుతుందని అంతకా వేశామని తెలిపారు

పురపాలక సంఘాల ఎన్నికలు వాయిదా?

రాష్ట్రంలో నడ్డయిన మున్సిపాలిటీలకు వచ్చే అక్టోబరులోగా మున్సిపలు ఎన్నికలు జరుపుతామని నేడు శాసన మండలిలో పురపాలకశాఖమంత్రి శ్రీకల్లూరుబ్రహ్మానందరెడ్డి చెప్పారు. తంతులగా అనవసరమైతే సభకు సంగతులు తెలియజేసే విషయాన్ని పరిశీలిస్తామన్నారు.

రాష్ట్రంలో 32 మున్సిపాలిటీలలో 70 మున్సిపాలిటీల కౌన్సిళ్ళు రద్దయినాయని, అవిగాక పరిషత్‌లలో వున్నయి వి, రాష్ట్రంలోని దాదాపు మూడవవంతు మంది పాలకులు నడుతున్నారని, వెంటనే ఎన్నికలు జరిపించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కనకదుర్గి నాగయ్య డిమాండ్ చేశారు. మంత్రి ఆ విషయం స్పష్టంగా చెప్పడానికి తిరస్కరించారు.

స్కూటర్ల తయారీ

అల్విన్ కంపెనీవారి స్కూటర్ల తయారీకి ప్రతిపాదన వచ్చింది, ఆ విషయం. ఆంధ్రా పాంతీక వ్యవహారాలు రూపొందించడంలో వుంటిని పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా తెలిపారు

ఉత్పత్తిమొదటిసంవత్సరం1975జూలై లో 24 వేల స్కూటర్లు ఉత్పత్తి అవుతాయని, ఆ తరువాత సంవత్సరాలలో పరుసగా 30 వేలు, 48 వేలు, 60 వేలు దాకా ఉత్పత్తి పెంచాలని ప్రతిపాదన వుందన్నారు.

ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సమయంలో అనంతపురం సుమ్పిపర్ కార్యాలయ భవనానికి దాదాపు 14 లక్షల రూపాయల నష్టం జరిగినదనీ, మరమ్మత్తులు ప్రభుత్వం నుండి రు. 2 లక్షలు గ్రాంటు కోరారని, యీ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డి. యస్. పి. రెడ్డి ప్రశ్నకు మంత్రి శ్రీ కల్లూ మన్నారాయణ సమాధానంగా తెలిపారు.

తగ్గిన కరెంటు కొరతవల్ల

కార్మికులు నిరుద్యోగానికి గురయ్యే ప్రమాదం

12 గంటలైనా కరెంటు సరఫరా చేయాలని

సహకార స్పిన్నింగ్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ డిమాండ్

రాజమండ్రి, మార్చి 26

కరెంటు కొరతవల్ల పరిశ్రమలకు సరఫరా అయ్యే కరెంటులో మొదట నష్టాన్ని వంకు కోతపెట్టారు కాస్త తగ్గించి కోత పెట్టారు ఇప్పుడు పగ్గాలంతులో మూడు వంతులు తగ్గించబడుతుంది నిర్ణయించినట్లు తెలుస్తుంది. దాని ప్రకారం రోజుకి 6 గంటలు మాత్రమే పరిశ్రమలకు కరెంటు అర్హమవుతుంది. ప్రధానంగా పిప్పుపట్టిన మీద 24 గంటలు పనిచేసే ఫ్యాక్టరీలలో కార్మికులు "లే అవుటు, నిరుద్యోగానికి గురయ్యే ప్రమాదం ఏర్పడింది.

రాజమండ్రిలో ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు, కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు 24 గంటలు పనిచేస్తాయి. పేపరుమిల్సువారికి వర్కింగ్ ఆపరేటర్లు వున్నారు. కాని తీవ్రమైన బొగ్గుకొరతవల్ల పరిశ్రమలు దెబ్బతింటాయి.

ఈ విషయాన్ని యూనియన్ అధ్యక్షులు శ్రీ ప్రభాకరలాదరి ఆంధ్రప్రదేశ్ విద్యుత్శాఖ మంత్రి తీసుకువచ్చి పేపరుమిల్సు కార్మికుల బాగోగు పరిశీలించి అయ్యేలా చూడమని విజ్ఞప్తి చేశారు.

కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో ఆపరేటర్లు రెండువున్నా ఫ్యాక్టరీ మూడు షిఫ్టులు పనిపెట్టాలంటే వాటికి తగిన సరిపోదు. కనీసం బ్లోరూమ్ వగైరాలు పనిచేయటానికి తగిన కరెంటు సరఫరాచేస్తే, ఫ్యాక్టరీ ఆపరేటర్లు పరసరాచేసే కరెంటు వర్కింగ్, స్పిన్నింగ్‌వగైరా నిర్వహించి మూడు షిఫ్టులు పని చేయవచ్చు. ఈ మిల్లులో కార్మికులు 400 మంది పనిచేస్తున్నారు. రోజుకి 40 నెలకు 10 బేళ్ళు, 60 నెలకు 15 బేళ్ళు తయారవుతాయి. మూడు రకాల నిష్పత్తిగా పెరిగిపోతు దరిదాపు 110 రూపాయలు అమ్ముతుంది. నూలు కొరతవల్ల, ధరల పెరుగుదలవల్ల చేనేత కార్మికులు ఏవిధమైన సంక్షోభంలో పడిపోయారు.

మూడు షిఫ్టులు పనిచేసే ఫ్యాక్టరీలకు అవసరమైన కరెంటును సరఫరా చేయాలంటే ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించవలసివుంటుందని, కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులోని బ్లోరూమ్ వగైరా పనిచేయటకు కనీసం 12 గంటలైనా కరెంటు సరఫరా అవగలదని కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూంది.

చిత్తూరుజిల్లాలో పెద్ద దెబ్బతినే ప్రమాదం

కరెంటు సంవత్సరాల్లకు కనీసం రోజుకు 12 గంటలయినా కరెంటు సరఫరా పెంచకపోతే జరగబోయే పరిణామాలు పూర్తిగా ఆలోచించి, ఆ 12 గంటలయినా కరెంటు సప్లయి సరఫరాలో వుంచాలని, చిత్తూరుజిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీ విల్లపాలెం వారు చేసిన డిమాండ్‌ను సమర్థిస్తూ శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

కాళహస్తి, పుత్తూరు, పుత్తూరు ప్రాంతాలలో పరిశ్రమలు నడుస్తున్నవి. కాలాకాలలో దాదాపు మూడు వేల 70 గ్రామాలలో వేరుశనగ, వరి, పొగాకు, పత్తి, కొన్ని పూర్తిగా నష్టపోతున్నాయని, దాదాపు వీటిపై ఆధారపడి వున్నాయని, ప్రస్తుతం అందుబాటులో కరెంటులోనుకనీసం రెండు మూడు దఫాలు అంతరాయాలు కలగ

అగ్రవర్ణాలవారిచే హరిజనవాడ దగ్ధం

ఉత్తరప్రదేశ్ గోండా జిల్లాలో

గోండా, మార్చి 28

హరిజనవాడను ఒక్కగ్రామానికి చెందిన సవర్ణులు తగులబెట్టిన పరిణామంగా 9 మంది హరిజనులు గాయపడ్డారు. ఇంతియాజ్ పోలీసు పర్యవేక్షకుడు చెందిన అతల్‌నగర్ గ్రామంలోని హరిజనులపై మంగళవారం సాయంత్రం సవర్ణులు తుపాకులు, లాఠీలతో దాడిచేసి ఈ హరిజనులను దోచుకున్నారు.

ఈ సందర్భంగా నలుగురిని అరెస్టుచేసినట్టు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎన్.పి యాదవ్ వర్తకుల వారికి తెలిపారు.

ఈ ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడడానికి పి. ఏ. సి. వినియోగించినట్టు అయన తెలిపారు

అయితే, శ్రీదు, ఏప్రిలతో సహా 12 మంది, ఈ సవర్ణ దుండగులు అపహరించుకు పోయిన విషయాన్ని మాత్రం కలెక్టర్ ధృవపర్చలేదు. హరిజనుల అపహరణ జరిగినట్టు నిన్న స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీ దీప్ నారాయణ్ పాండే ప్రకటించాడు.

ఇప్పుటికి హరిజన పేరులు అమ్మనమూల్ లోని ఐదుగురు స్థలాన్ని ఆక్రమించుకోవడం వల్ల సవర్ణులకు కోపకారణమైందని తెలుస్తుంది.

మహారాష్ట్ర పోలీసు కాల్పుల్లో ఇద్దరి మృతి

బొంబాయి, మార్చి 28

మహారాష్ట్రలోనిపర్ భనీ జిల్లా జిన్‌పల్‌లో నిన్న పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

పూర్తి జిగేషన్ ప్రాజెక్టులో ఉద్యోగాల నేసంపల్పిన అభ్యర్థులు, ఆ కాలేజి ఇంతకు ముందే శిక్షణ చేయబడినవన్న ఎంతకు మని హింసాకాండకు కలవడంతో కాల్పులు జరిపినట్లు పోలీసులు అధికారులు.

పరిస్థితి అదుపులో వుంది. పట్టణంలో 144 వ సెక్షన్ విధించబడిందని ఇన్స్పెక్టర్ పోలీస్ ప్రధాన స్థావరాలయిని కలిసిన సమాచారం తెలియవుతుంది.

ఇల్లుకూలి చేనేత కార్మికుని మృతి

—సిరిసిల్ల గ్రామంలో

సిరిసిల్ల, మార్చి 29

కరీంనగర్ జిల్లా, సిరిసిల్ల గ్రామంలో మార్చి 25 వ తేదీ రాత్రి ఇల్లుకూలి నూడిడి రామయ్య (45) అనే చేనేత కార్మికుడు మరణించాడు.

అతనికి భార్య నలుగురు పిల్లలున్నారు. ఇల్లు కూలిన వెంటనే రామయ్య అతని భార్య పిల్లలను ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు.

డాక్టరు వెంటనేవచ్చి చికిత్సచేసివుంటే రామయ్య ప్రాణానికి హాని లేదని తెలుస్తున్నది. (వి వి)

ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 29

1973 - 74 సంవత్సరంలో మొదటి పదినెలల కాలంలోను గత సంవత్సరం యదే కాలంలో జరిగిన ఎగుమతులకంటే 23.6 శాతం ఎక్కువని వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పి. సి. జార్జి అన్నారు.

ఎగుమతులు రు. 1,920.6 కోట్లు దాటాయని అయన అన్నారు.

బ్యాంకింగ్ కమిషన్ సిఫార్సులకు తిరస్కృతి

బ్యాంకింగ్ కమిషన్ చూపించిన పద్ధతిలో బ్యాంకింగ్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించకుండా, కమిషన్ సిఫార్సులను తిరస్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

రాజమండ్రి పేపరుమిల్లులో స్యూపరింటు విభాగం

శ్రీ బసిరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 29

రాష్ట్రంలో ఉన్న పేపర్ మిల్లుల్లో ఉత్పత్తి పెంచటానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరాలు లేవని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా శాసన మండలిలో వర్తమాన మంత్రి శ్రీ బసిరెడ్డి నేడు తెలిపారు.

రాజమండ్రి మిల్లు రు. 20 కోట్లతో స్యూపరింటు విభాగాన్ని పెట్టాలనిఒకప్రతిపాదన చేస్తుందనీ, ఇంక

రాజమండ్రిలో పంచదార కార్డుల కుంభకోణం

దొంగ కార్డులపై కొనుగోలు చేసిన పంచదార

(ఆంధ్రప్రదేశ్ ఎడిషన్)

రాజమండ్రి మార్చి 28

కొన్ని యితర ఎస్టేట్‌లలోనూ రాజమండ్రి పట్టణంలో కొద్దిమంది కొత్త కార్డులు పొందిన వారికి కుటుంబానికి పంచదార ఇవ్వకుండా దొంగ కార్డులు పుట్టుకొస్తున్నాయి. అయినా పంచదార కొనలేని కుటుంబాలు ఎన్నో ఈ కొత్త కార్డులలోను దొంగ కార్డులు పున్నాయని అనేకమంది రద్దుచేసి కొత్తకార్డులు యిచ్చేందుకు లెక్కలు తయారు చేయించారు. ఆ కొత్త కార్డులు పంపకం చేసి 6 మాసాలైంది. ఇంకనూ కొత్త కార్డుమీద పంచదార పంపకం జరగాలని అడిగేవారు లెక్కలేనంతమంది కాని కొత్తకార్డులు 60 000 వేలకు చేరాయి. దీనితో అధికారులలో గందరగోళం పెరిగింది. దొంగకార్డులు రద్దుచేయటానికి ప్రయత్నిస్తే దొంగ కార్డుల సంఖ్య పెరిగిపోయింది. అందుచే యీ కొత్త పాత కార్డులమీదనే పంపకం జరుగుతూంది. 13 వ వార్డులో కొందరు డివ్యూటీ తహసీల్దార్లు పరిశీలన చేస్తే అక్కడనే 800 దొంగ కార్డులు దొరికినట్లు తెలుస్తూంది. ఈ విధంగా అన్ని వార్డులలోను దొంగ కార్డుల సంఖ్య ఎంతో అంగా పెరిగినట్లు తెలుస్తూంది.

పంచదార డీలర్లు ప్రభుత్వ నిబంధనలో కొందరు తుమ్మక్కు అయి యీ దొంగ కార్డులు సృష్టిస్తున్నారు. పాత కార్డులు రద్దు చేస్తే కొందరు డీలర్లు దగ్గర పుచ్చుకొంటున్న కార్డులు రద్దవుతాయని కొత్త కార్డులు ప్రవేశపెడితే కొందరు దగ్గర వున్న దొంగకార్డులు రద్దవుతాయని తెలుస్తూంది. అందుచే డీలర్లు తమ నిలుపుదలలో వున్న పెద్దల ప్రభావంతో దొంగ కార్డులు రద్దవకుండా జాగ్రత్తపడుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వయంత్రాంగంలోని అవినీతి, అధికార అసమర్థత స్పష్టంగా కనపడుతూంది.

డీలర్లు ప్రభుత్వయంత్రాంగాన్ని ఉపయోగించుకొనేమేకాక వేద ప్రజాపంపిణీకి అరా పూపే కార్డుకి మూడు రూపాయిలు వసూలు కొంటున్నారు. ఈ రకంగా డీలర్లు అసాధారణమైన అర్జనని చేస్తున్నారు.

ఈ విషయాన్ని గూర్చి కలెక్టరుకు సబ్జాల కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వాసుపల్లి వీరస్వామి జి ముత్యంరాజు తెలియచేసారు. వెంటనే కార్డులు పంపకం జరగేలా చూడమని విజ్ఞప్తి చేశారు.

కో ఆపరేటివ్ స్టోర్సులో కార్డులు పున్నవారికి బియ్యంకూడా కార్డులు పున్నాయి. అనేక మంది కార్డులు లేకుండా పున్నవారు పున్నారు. ఈపరిస్థితిని తక్కువచేయడానికి అధికారులు వెంటనే కనీస చర్యలు తీసుకోవలసిన అవసరం.

అఖిల భారత గ్రాఫైట్ ఇండస్ట్రీస్ స్వర్ణోత్సవాలు ఏప్రిల్ 4, 5 తేదీలలో

రాజమండ్రి, మార్చి 28

అఖిలభారత గ్రాఫైట్ ఇండస్ట్రీస్ స్వర్ణోత్సవాలు ఏప్రిల్ 4 5 తేదీలలో ఇక్కడ జరుగుతాయి. ఈ వుత్సవాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభిస్తారు. ఈ వుత్సవాల సందర్భంగా ఒక ప్రదర్శన ఏర్పాటుచేసే సావనీరును ప్రకటిస్తారు.

ఉత్సవాల సందర్భంగా జరిగే ఏర్పాట్లను శ్రీ కె. ఎల్ నరసింహం డివ్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ శ్రీ పై రామలింగారావు మూసం నిర్మాత స్పెషల్ ఆఫీసరు ఎత్తిన వారికి తెలియజేశారు.

ఉత్సవాల స్టీరింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ లొల్లగు లక్ష్మణరావు శ్రీ గంపా బసవరాజుతో మాట్లాడారు.

మంగళగిరి చేనేత కార్యకర్తల కృషి

మంగళగిరి మార్చి 28

ఈనెల 30 31 తేదీలలో చీరాలలో జరుగనున్న అఖిలభారత చేనేతకార్మికుల మహాసభకు మంగళగిరి చేనేత కార్మిక సంఘ కార్యకర్తలు ఎన్నుకోబడడంతో కృషి చేస్తున్నారు.

గ్రూపు సమావేశాలు వేద సమావేశాల ద్వారా విషయాన్ని ప్రాముఖ్యత చేనేత కార్మికుల సంఘటిత పోరాటావశ్యకతను వివరిస్తున్నారు. ఇప్పటికే రు 1500 వసూలు చేశారు. సదస్సుకు 15 మంది ప్రతినిధులతోపాటు కొంతమంది వలంటీర్లుగా వెళ్ళటానికి నిర్ణయించారు.

చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ వి. విఠలాచార్యులు కార్యదర్శి శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు శ్రీ గంగిశెట్టి సుబ్బరావు కార్యకర్తలు యీ కార్యక్రమంలో నిమగ్నులై పని చేస్తున్నారు.

కనీస వేతనాలకై నిరాహార దీక్షలు

నల్లగొండ మార్చి 1

కనీస వేతనం రు 2.50 కోసమై రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు నెలల నుండి చేస్తున్న నిరాహారదీక్షలో నేడు మూడో రోజున ఆర్ టి సి డిపో నల్గొండ 11 మంది కార్మికులు సహా నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో పాల్గొన్న వారిలో బ్యాంకు, ప్రెస్ మెకానిక్, పైర్ పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

నిరాహారదీక్షలకు శ్రీ ఎస్ ఎం కాజీ నాయకత్వం వహించారు.

జాతీయ [illegible]

[illegible]

[illegible] కొనసాగించాలని [illegible] తేల్చి

ప్రస్తుత ఎన్నికలో గత కొనసాగే [illegible] శ్రీమతి గాంధీగారిని తొలగించి వేయాలని హెచ్చరించారు.

ఒక విలేకరి ఎన్నికకు సమాధానమిస్తూ [illegible] ఎవరికి [illegible] ప్రభుత్వం కోసం చేయకుండా చేస్తాం అని తెలిపారు.

ఎడిటర్లు స్వేచ్ఛకు సంబంధించిన [illegible] ప్రభుత్వం [illegible] ప్రజాభీష్టం మైనదైనవి, అయితే ప్రజలకు సంబంధించిన సమస్యల దగ్గరకు వచ్చే సరికి అది ప్రజాస్వామ్యరహిత విధానాలను అవలంబిస్తున్నదని అయితే సత్వరమే విధంగావ్యతిరేక చేస్తేఅదిలోంగిపడ్డ అవకాశం వుందికాబట్టి దానిని నూటికి నూరుశాతం అభివృద్ధి నిరోధక ప్రభుత్వంగా పరిగణించడ లేమన్నారు.

తప్పిన చర్చలు

దేశంలో నిస్తేజం ఏర్పడివున్న పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఆర్థిక సమితి అనేక సూచనలు చేసింది.

ఎంపి రూపాయల, అప్పు విలువగల నోట్లను రద్దుచేయాలని సమర్థవంతమైన ఎగుమతి వినిమయ యంత్రాంగంద్వారా నిత్యజీవితావసర వస్తువులన్నింటి వంపిణీ, అమలుచేయ వలసిన ప్రణాళికను పునర్వ్యవస్థీకరించాలని సూచించింది.

రుణ విధానాలను పునర్నిర్మించాలని, లోటు బడ్జెట్ విధానానికి స్వస్తి చెప్పాలని గ్రామీణ ప్రాంతాలలోనిధనికులపై పన్నులు విధించాలని, కమతపరిమితులరంగాన్ని ప్రోత్సహించాలని విదేశీ రుణాలపై మారటోరియం ప్రకటించాలని, ప్రభుత్వరంగ పరిశ్రమల యాజమాన్యాలలో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలని కీలక పరిశ్రమలను జాతీయం చేయాలని కూడా సూచించింది.

రాజ్యసభలో పార్టీల బలాబలాలు

న్యూఢిల్లీ మార్చి 28

రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీలలో డి యం కె కమ్యూనిస్టుపార్టీలు ప్రథమ ద్వితీయ స్థానాలను ఆక్రమించాయి.

మొత్తం 230 సభ్యులు గల సభలో కాంగ్రెస్‌కు 130 మంది వున్నారు.

ప్రతిపక్షపార్టీలలో డి యం కె 12మంది సభ్యులతో ప్రథమస్థానాన్ని కమ్యూనిస్టుపార్టీ 11 మంది సభ్యులతో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించాయి.

జనసంఘ్ 10 మంది సభ్యులతో తృతీయ స్థానాన్ని ఆక్రమించింది.

సిపిఐ కేటగిరి 9 మంది, సోషలిస్టు పార్టీకి 7 గురు ముస్లిమ్‌లీగ్‌కు 5 గురు ఎస్ డి ఎ 6 గురు పోరాడిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీలకు కలసి 6గురు, స్వతంత్రపార్టీకి ఇద్దరు, అన్నా డి యం కె కు ఇద్దరు. ఫార్వర్డ్‌బ్లాక్‌కు ఇద్దరు, ఇతరులు 7 గురు వున్నారు 14 మంది ఇండిపెండెంట్ సభ్యులున్నారు.

మిగిలిన 8 సీట్లకుగాను గుజరాత్‌కు చెందిన ముగ్గురు సభ్యులు ఎన్నిక కావలసివుంది. 4 గురు సభ్యులను ఎన్నికలో 2 వ తేదీన రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.

శ్రీమతి సీతాదేవి మృతివల్ల వంతాల మంది ఒక ఖాళీ ఎన్నిక జరుగవలసివుంది.

ప్రొక్యూర్‌మెంట్‌కు ప్రస్తుతి చెప్పాలట కోళయ్య వాదన

హైదరాబాద్, మార్చి 28

ప్రభుత్వం అవలంబించే మిల్లర్ లెవీ పద్ధతి వల్లనే ధరావరగా బియ్యం ధరలు పెరుగుతున్నాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కోళయ్య అన్నారు.

కానమండలిలో అత్యవసర వస్తువుల సరఫరాపై జరిగిన సంగ్రహ చర్చలో ఆదివారం అయిన పాల్గొన్నారు.

బియ్యం రాని రెండు పండుగలకుగాను బియ్యం సరఫరా కావలసిన ప్రస్తుతం అహారధాన్యం బియ్యం విడుదల చేస్తున్నప్పటికీ మిల్లర్లు ఎవరికి బియ్యాన్ని సరఫరా చేసేటట్లు చేయవలసిన మిల్లర్లు తరపున అయిన సూచించారు ఆహార ధాన్యాలు ఇచ్చిన నాణ్యాలు మేరకు మిల్లర్లు కూడ అ రేటు చెల్లిస్తే బియ్యాగలరని అన్నారు.

జనసంఘ్ సభ్యుని పాతపాట

ప్రభుత్వం కంట్రోలు విధింపరదంచలసి ధరలు పెరిగిపోతున్నాయని జనసంఘ్ సభ్యులు శ్రీ యల్ యన్ రాజు అన్నారు.

ప్రభుత్వ నిరాదరాలవల్ల ధరలు పెరగ్గా అందుకు కారణాలు దొంగవ్యాపారులు దొంగ నిల్వదార్లపై త్రోసివేసి తప్పించుకునేందుకు ప్రజల ఆగ్రహాన్ని వారిపై మళ్ళించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

వెంటనే బియం సేకరణ ఆపివేయాలన్నారు అందుకు బదులుగా ధాన్యాన్ని సేకరించవచ్చునన్నారు.

దొంగ వ్యాపారుల ఎదుదలపట్ల అసంతృప్తి

ధాన్యం సరఫరాలు శ్రీ కృష్ణ మోహనరావు మాట్లాడుతూ ధరల పెరుగుదలపట్ల ఆందోళన కలిగించారు. బియ్యం నిల్వలు పట్టుకొని ఆందోళన ప్రారంభించారని తెలిపారు.

అంతర్రాష్ట్ర భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసిన దొంగ వ్యాపారులను దొంగ నిల్వలు విడుదల చేయడంవల్ల యితర వ్యాపారులకు భయం పోయిందని కాబట్టి వారిని విడుదల చేసినప్పటికీ వారిపై క్రిమినల్ కేసులను కొనసాగించి, శిక్షలు పడేలా చూడాలని అయన కోరారు.

ప్రభుత్వ న్యూస్‌ప్రింట్ విధానం : లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 28

న్యూస్‌ప్రింట్ విషయంలో ప్రభుత్వం అమలుపరిస్తున్న విధానంవల్ల చిన్నపత్రికలు మధ్యరకం పత్రికలు నష్టపడుతుండగా, గుత్తపత్రికలు లాభపడటం జరుగుతున్నదని వెడు లోక్‌సభలో విలువుడు సభ్యుడు విమర్శించారు.

కాంగ్రెసు పార్టీలకు ఆకాశవాణి ద్వారా ప్రచారం చేసుకొనేందుకు ప్రభుత్వం సమయాన్ని కేటాయించడంపై నిర్దిష్టమైన ఎత్తాన్ని అనుసరించాలని వారు కోరారు.

ఎమర్జెన్సీ ప్రసార కాలం చెందిన అనుభవం ఎదురైనప్పుడు జరిగిన తప్పును తిరిగి ప్రారంభిస్తూ న్యూస్‌ప్రింటు కొరత మీద ప్రభుత్వం దురుద్దేశ్యంతో వ్యవహరించిందని స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ పిలూమోడీ అన్నారు.

ప్రపంచంలో సరసరా అయ్యే న్యూస్‌ప్రింటులో భారతదేశం 8 శాతం మాత్రమే వినియోగించుకుంటున్నదని, ఇందులో వార్తాపత్రికలకు 0 2 శాతం మాత్రమే లభ్యమవుతున్నదని ఆయన అన్నారు.

మూడు నెలల లోపల ఈ కృత్రిమ కొరతను అంతం చేస్తామని ప్రభుత్వం హామీ యివ్వాలని ఆయన డిమాండు చేశారు.

